విలేఖర్లు కావలెను
జ్యోతి ప్రభంజనం దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్ సి ఇన్చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను.
సంప్రదించ వలసిన నెంబర్:
7095999737,9908103501

PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:12 ఎడిటర్: రాపోలు లింగస్వామి 12 -09 -2026 శనివారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00

## నేరుగా యూరియా ఇవ్వాలని డిమాండ్

కరీంనగర్: యూరియా కోసం రైతులకు కొత్త కష్టాలు తప్పడం లేదు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేపట్టగా ఇటీవల దాన్ని మూసివేసి కేంద్ర ప్రభుత్వం ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ యాప్ ద్వారా యూరియాతో పాటు, డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్ తదితర ఎరువులను బుక్ చేస్తున్నారు. చాలా మంది వరకు గత యాప్ ద్వారా యూరియా బస్తాలను వానాకాలం సీజన్‌కు సరిపడా యూరియా తీసుకున్నారు.కొత్త యాప్‌లో మళ్లీ అన్నిరకాల ఎరువుల పూర్తి కోటాను చూపిస్తుండటంతో కొందరు అదనంగా కొనుగోలు చేస్తున్నారు. దీంతో కొరత తలెత్తే ప్రమాదం ఉంది. కొత్తగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత ఆధార్ లేదా ఫార్మర్ రిజిస్ట్రీ నంబర్ ద్వారా యాప్‌లో రిజిస్ట్రేషన్ అవుతుంది. గత యాప్ మాదిరిగా కాకుండా ఇందులో రైతులు ఇబ్బందులకు గురవతున్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తయిన రైతుల భూముల వివరాలు యాప్‌లో కచ్చితంగా చూపుతాయని ప్రభుత్వం పేర్కొన్నా చాలా మందికి సంబంధించిన వివరాలు యాప్‌లో అసం పూర్తిగానే దర్శనమిస్తున్నాయి.కొందరు రైతుల వివరాలు అసలే కనవించకపోవడంతో



ఏఈవోల వద్దకు పరుగెడుతున్నారు. మరో వైపు యాపిల్ తదితర కంపెనీల ఫోన్లలో కేంద్ర ప్రభుత్వ యాప్ డౌన్‌లోడ్ కాకపోవడం, రైతులు యాప్‌ను తెరిచిన ప్రతీసారి ఆధార్ అనుసంధాన ఓటీపీని నమోదు చేయాల్సి రావడం, అన్ని రకాల ఎరువుల బుకింగ్‌ను యాప్‌లో ఒకేసారి చూపుతుండటం సమస్యగా మారింది.

## అసెంబ్లీలో బీసీ తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి పొన్నం.

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన బీసీ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కమలం పార్టీ ఎమ్మెల్యేలు సభ నుంచి వెళ్లిపోయారు.దీనిపైశాసనసభలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క తీవ్రస్థాయిలో మండిప డ్డారు. బీసీలప్రయోజనాల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన తీర్మానానికి మద్దతు ఇవ్వకుండా బీజేపీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేయడం బాధాకరమని అన్నారు. బీసీల హక్కులు, రిజర్వేషన్ల విషయంలో బీజేపీ తన నిజమైన వైఖరిని బయటపెట్టాలని డిమాండ్ చేశారు.బీజేపీని బీసీ ద్రోహుల పార్టీ,మనువాదుల పార్టీ అం



టూ మంత్రి పొన్నం తీవ్ర విమర్శలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం జరిగేలా ముందుకెళ్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ వైఖరిని తెలంగాణలోని బీసీ ప్రజలు గమనించాలని, బీసీ సంఘాలు ఆ పార్టీ నాయకత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. కులగణన ద్వారా దేశంలో నెలకొన్న కుల అసమానతలను తగ్గించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. బీసీ కులగణన విషయంలో కేంద్రం ఒకటి చెబుతూ.. మరోటి చేస్తోందని ఆరోపించారు. ఇకనైనా బీసీల డిమాండ్‌ను కేంద్రం గుర్తించి కులగణన చేపట్టాలని కోరారు.

## సెప్టెంబర్ 17 నుంచి సేవా సంకల్ప్ అభియాన్ ప్రారంభం

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్17వరకు'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు రాంచంద ర్రావు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరిం చుకు ని నెలరోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు చేయనున్న ట్లు పేర్కొన్నారు. సేవా కార్యక్ర మాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు పార్టీ కార్యకర్తల్లో సేవా భావాన్ని పెం పొందించడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని రాంచందర్ రావు చెప్పారు.ఈ మేరకు సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించాలని బీజేపీ రాష్ట్ర



అధ్యక్షుడు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. మోదీ పాలనలో జన్‌ధన్ యోజన, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా పేదలను బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించి సంక్షేమ ప్రయోజనాలను నేరుగా అందిస్తున్నామని ఆయన వివరించారు. యూపీఐ, డిజిటల్ చెల్లింపుల విస్తరణతో భారత్ ప్రపంచ డిజిటల్ పేమెంట్ రంగంలో కీలక స్థానాన్ని సాధించిందన్నారు.

## 70 వేల కోట్ల ఏఐ సెంటర్‌తో తెలంగాణకు సరికొత్త పారిశ్రామిక దిశ

**సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అభినందనలు**

**చిన్న పరిశ్రమలను ప్రోత్సహిస్తేనే స్థానిక యువతకు భారీగా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు×**

**సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు పెండింగ్ సబ్సిడీలు వెంటనే విడుదల చేయాలి**

**2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలి**

హైదరాబాద్, సెప్టెంబర్ 11: తెలంగాణ రాష్ట్రానికి సుమారు ?70 వేల కోట్ల పెట్టుబడితో, ఒక గిగావాట్ సామర్థ్యంతో ఏఐ సెంటర్‌ను తీసుకురావడంలో కృషి చేసిన ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారికి, పరిశ్రమలు మరియు ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ శాసనసభలో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి, ఐటీ రంగం మరియు ఉపాధి అవకాశాలపై మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారు పలు కీలక అంశాలను ప్రస్తావించారు.సాఫ్ట్‌వేర్ కంపెనీలు లేదా ఐటీ సంస్థలను ఒక ప్రాంతానికి తీసుకురావడం అంత సులభమైన విషయం కాదని, వాటి ఏర్పాటు వెనుక అనేక ఆర్థిక, సాంకేతిక, మౌలిక వసతులు, మానవ వనరులకు సంబంధించిన సమీకరణాలు ఉంటాయని పేర్కొన్నారు. తాను కూడా గతంలో సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేసిన సమయంలో వివిధ దేశాల్లోని సాఫ్ట్‌వేర్ కంపెనీలు, పరిశ్రమల



అభివృద్ధి విధానాలపై అధ్యయనం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 2వ పేజీలో ..

## బ్రిక్స్ సదస్సు కోసం ఢిల్లీకి పుతిన్.. ప్రధాని మోదీతో కీలక భేటీ

18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 12,13 తేదీల్లో న్యూ ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనుంది. పుతిన్ బ్రిక్స్ బిజినెస్ ఫోరం సమావేశంలో ప్రసంగించడానికి ముందు ప్రధాని మోదీతో ద్వైపా క్షిక చర్చలు జరపనున్నారు కీలక ఘట్టానికి తెరలేచింది.ఇరు దేశాల మధ్య వాణిజ్యం,ఇంధనం,రక్షణ, పెట్టు బడులు,రవాణా తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.అలాగే అంతర్జాతీయ పరిణా మాలు,ప్రాంతీయ భద్రత,ఉ



క్రెయి న్-రష్యాయుద్ధం, పశ్చి మాసి యాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలతో పాటు ద్వైపాక్షిక సహ కారంపై ఇరువురూ చ ర్చించే అవకాశం ఉంది.ఆగ నస్ట 31న బిష్కెక్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ సద స్సు సందర్భంగా కూడా మోదీ, పుతిన్ సమావేశమయ్యారు. కాగా, బ్రిక్స్ సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు పలు ఇతర దేశాలనేతలతో కూడాసమా వేశం కానున్నారు.దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, మలేషియా ప్రధాన మంత్రిఅన్వర్ ఇబ్రహీం,ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసిలతో సహా ఇతర అంతర్జాతీయ నాయకులతో కూడా సమావేశాలు నిర్వహించనున్నారు..

## అసెంబ్లీకి వెళ్తుంటే యుద్ధ వాతావరణం సృష్టించారు

హైదరాబాద్: అసెంబ్లీ వద్ద తమకు జరిగిన అవమానం చాలా బాధ అనిపించిందని బిఆర్ఎస్ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేల పట్ల కీచకంగా వ్యవహరి స్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడు తూ. మహిళా ఎమ్మెల్యేల జుట్టు పట్టుకుని లాగుతూ అరాచకం సృష్టించే యత్నంచేశారని,కుట్రలో భాగంగానే ఇదంతా జరిగిందని అర్థమవు తోందనిసబితా విమర్శించారు.వారిని రక్షించే క్రమంలోతమ ఎమ్మెల్యే లు ప్రయత్నించారని, ఎమ్మెల్యేలను తోసేస్తే కిందపడిపోగా వాళ్లను తొక్కేశారని మండిపడ్డారు. మంత్రి జగదీష్ రెడ్డి బిపి పెరిగి ఆరోగ్య సమస్యలుఎదుర్కొన్నారని,చాలా మంది శాసనసభ్యులకుదెబ్బలు తగి లాయని ఆవేదనవ్యక్తం చేశారు.అసెంబ్లీకి వెళ్తుంటే యుద్ధ వాతావర ణం సృష్టించారని, మూడు రోజులుగా అడుగుతుంటే అరణ్య రోదనే అవుతోందని ధ్వజమెత్తారు. వారిని అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకునే అధికారం ఎవరిచ్చారు? అని సబితా ప్రశ్నించారు. ఎవరు ఆదేశాలు ఇస్తే ఆపారనేది అడుగుతుంటే సమాధానం లేదని, అసెంబ్లీలో తమ వాదన వినడానికి కూడా సిద్ధంగా లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ జరిగిన తొలి రోజు అరెస్టు చేశాక పార్టీ ఆఫీస్ కు తరలించారని, మహిళా ఎమ్మెల్యేలపై దాడి ఘటనపై డిజిపి ఆఫీసులో ఫిర్యాదు చేశామని సబితా పేర్కొన్నారు.

## సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన విరమించుకోండి

### అసెంబ్లీలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ నియోజకవర్గంలోని సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను పూర్తిగా విరమించుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యే.డంపింగ్ యార్డ్ ఏర్పాటును సిద్దాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రతిపా దనకు వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు కొనసాగిస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసు కెళ్లారు.షాద్‌నగర్ ప్రాంతం హైదరాబాద్ అంతర్జాతీయ వి మానాశ్రయానికి అత్యంత స మీపంలో ఉందని ఎమ్మెల్యే శం కర్



పేర్కొన్నారు.ఇలాంటి కీల క ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్‌లో పర్యావరణ పరమైన స మస్య లు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పర్యా వరణ పరిరక్షణతో పాటు భవిష్య త్ తరాల ప్రయోజనాలను దృష్టి లో ఉంచుకుని సిద్దాపూర్ డంపిం గ్ యార్డ్ ప్రతి పాదనపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా విరమించుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కోరారు.

# సంపాదకీయం

## శ్రీశైలం ఖాళీ.. కారకులెవరు?

ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జల వివాదాలు రోజురోజుకూ తీవ్రం కావడానికి కేంద్ర జలశక్తి శాఖతో పాటు గోదావరి?కృష్ణా యాజమాన్య బోర్డుల క్రియారాహిత్యంకూడా ఒక కారణం. చట్టబద్ధత గలఈ సంస్థలు ఆచరణలో పోస్టాఫీసుపని చేయడానికి అలవాటుపడ్డాయి. కేంద్ర జలశక్తి శాఖ నిమ్మకు నీరెత్తినట్లుంది. రాష్ట్ర విభజన చట్టం సబ్ సెక్షన్(1), సెక్షన్ 84 మేరకు అపెక్స్ కౌన్సిల్ ఎప్పటికప్పుడు రెండు నదీయాజమాన్య బోర్డులపని తీరును అజమాయిషీ చేయాల్సి ఉంది.నదీ బోర్డులపై అపెక్స్ కౌన్సిళ్లకు అధికారముందని మనముఖ్యమంత్రులకూ తెలిసినట్లు లేదు. పన్నెండేళ్ల కాలంలోరెండుసార్లు మాత్రమే అపెక్స్‌కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. దీనికి తోడు రెండు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలు పరస్పర విరుద్ధంగాఉండటంతోఆయా రాష్ట్ర ప్రభుత్వాలునిరాసక్తిగా ఉన్న బోర్డులతో నిమిత్తం లేకుండా తమఅవసరాలు తీర్చుకుంటున్నాయి. ఫలితంగా ఎల్‌నినో ప్రభావం, రానున్న నీటి ఎద్దడి, వచ్చే వేసవి... వీటితో నిమిత్తం లేకుండా శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలు ఖాళీ చేస్తున్నారు.ఈఏడాది ఎల్‌నినో వల్లవర్షాలు పడవని, సాగు నీటికి కాదు కదా, తాగునీటికి కూడా కటకటలాడాల్సి ఉంటుందని లోకం కోడై కూస్తున్నా.. కృష్ణానది యాజమాన్య బోర్డులో చలనం లేదు. నీటి సంవత్సరం జూన్ నుంచి ప్రారంభమైనా, ఇంతవరకు బోర్డు పూర్తిస్థాయి సమావేశం జరగలేదు. త్రిసభ్య కమిటీ అంటూ ఆ మధ్య ఒక సమావేశం జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య పొంతన కుదరకపోవడంతో వాయిదా వేశారు. తిరిగి ఈ నెల నాలుగున అదే త్రిసభ్యకమిటీ సమావేశం జరిగింది.ఒక దఫా త్రిసభ్య కమిటీ సమావేశంలో పొంతన కుదరనపుడు మళ్లీ త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయడం బోర్డు సభ్య కార్యదర్శి బాధ్యతారాహిత్యాన్ని సూచిస్తోంది. నీటి సంవత్సరం మొదలై మూడు నెలలు గడుస్తున్నా బోర్డు చైర్మన్ ఏంచేస్తున్నట్లు?ఇదిలావుండగా జలవివాదాల పరిష్కారానికి ఏర్పడిన కేంద్ర కమిటీ సమావేశం ఎజెండా పైనే కుస్తీ పడుతోంది. ఇటీవలి త్రిసభ్య కమిటీ సమావేశంలో రెండు రాష్ట్రాలూ ఎవరి వాదనకువాళ్లు కట్టుబడగా,ఈ నెల ఆఖరు వారంలో బోర్డు సమావేశంనిర్వహించాలని నిర్ణయించారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఆంధ్రప్రదేశ్ నీటిని తరలించడం నిలిపివేయాలని తెలంగాణచేసిన ఫిర్యాదును ఆంధ్రప్రదేశ్‌కు;తెలంగాణ విద్యుదుత్పత్తి చేస్తూ శ్రీశైలం నుంచి కిందకు నీళ్లు వదిలేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ చేసిన ఫిర్యాదును తెలంగాణకు... యాజమాన్య బోర్డు పంపింది.ఈ పనికి చట్టబద్ధత గల సంస్థ అవసరం లేదు. కనీసం బోర్డు సభ్య కార్యదర్శి రెండు రాష్ట్రాలూ తమ అనుమతి లేకుండా ఎవరి వాటా ఎంతో తేల్చే వరకు ఆగాలని హెచ్చరించి ఉండవచ్చు. నీటి సంవత్సరం మొదలై మూడు నెలలు గడుస్తున్నా పూర్తిస్థాయి బోర్డు సమావేశం జరగలేదు. అయినా రాష్ట్రాల ప్రజల అవసరాలు మాత్రం ఆగవు కదా? ఈ విషయంలో రాష్ట్రాలను తప్పు పట్టలేం. ఈ లోపు రాయలసీమలో తీవ్ర ఆందోళన మొదలైంది. ఈ ఏడాది సాగునీరు మాట అటుంచి, తాగునీటికి కూడా వలసలు పోయే దుస్థితి ఏర్పడుతుందని, శ్రీశైలం జలాశయం ఖాళీ చేస్తున్నారని ఆందోళనలు జరుగుతున్నాయి.సీమ వాసుల గోడు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ నీటి సంవత్సరంలో వంద టీఎంసీలకు పైగా నీళ్లు వృథాగా పోయాయి.ఈ నెల 10నాటికి శ్రీశైలం నీటిమట్టం 866 అడుగులకు చేరింది.ఈ నెల నాలుగున త్రిసభ్య కమిటీ సమావేశం ముగిస్తూ అప్పటికి మేల్కొన్న బోర్డు సభ్య కార్యదర్శి... శ్రీశైలం నుంచి తెలంగాణ విద్యుదుత్పత్తి నిలిపివేయాలని, ఆంధ్రప్రదేశ్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి నీటి విడుదల ఆపాలనిఆదేశాలు ఇచ్చారు.కానీ ఏ రాష్ట్రమూ ఈ ఆదేశాలు పాటించడం లేదు.ఈ నెలాఖరు నాటికి శ్రీశైలం జలాశయం డెడ్ స్టోరేజీకి తెస్తారేమో! రోజూ ఇంచుమించు మూడు టీఎంసీల నీళ్లు కిందకు పోవడం గానీ,జలాశయంనుంచి ఎవరికివారు వాడుకోవడం గానీ జరుగుతున్నది.ఇదిలావుండగా ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇరిగేషన్ శాఖపై సమీక్ష చేస్తూ శ్రీశైలం జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్ మల్యాల, ముచ్చుమర్రి తదితర అవుట్‌లెట్ల నుంచి నీటిని తరలిస్తున్నందున తాము విద్యుదుత్పత్తి చేసేందుకు శ్రీశైలం జలాశయంలో నీళ్లు ఉండడం లేదని,అందుకు ఏపీ నుంచి పరిహారం కోరేందుకు ప్రస్తుతం విచారణ జరుపుతున్న ట్రిబ్యునల్ వద్ద ప్రస్తావించాలని తమ అడ్వొకేట్‌ను కోరారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ విద్యుదుత్పత్తి నిలిపివేస్తుందని భావించగలమా? దేశంలో పలు రాష్ట్రాలు ఉమ్మడిగా అనుభవించే ప్రాజెక్టులు ఉన్నాయి. కానీ తెలుగు రాష్ట్రాల మధ్య ఏర్పడే ఉద్రిక్త పరిస్థితులు వీటి మధ్య లేవు. భాక్రానంగల్ ప్రాజెక్టును పంజాబ్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలు ఉపయోగించుకుంటున్నాయి. సర్దార్ సరోవర్ ప్రాజెక్టును నర్మదా నదిపై గుజరాత్‌లో నిర్మించారు. దీన్ని రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ఉమ్మడిగా ఉపయోగించుకొంటున్నాయి. బిహార్‌లో గండక్ ప్రాజెక్టును నిర్మించగా... బిహార్, ఉత్తరప్రదేశ్, నేపాల్ ఉమ్మడిగా అనుభవిస్తున్నాయి. ఏపీ, తెలంగాణ లాగా ఈ రాష్ట్రాలు రచ్చకెక్కడం లేదు. నీళ్లతో రాజకీయాలు మిళితమైనందున తెలుగు రాష్ట్రాల్లో ఈ పరిస్థితి తటస్థించింది.శ్రీశైలం జలాశయం నుంచి సెప్టెంబర్ 7న ఉదయం 7 గంటల వరకూ 49,649 క్యూసెక్కుల నీరు వాడుకొన్నారు. అందులో 16,371 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు చేరింది. 33,278 క్యూసెక్కులు అంటే 2.89 టీఎంసీలు రెండు రాష్ట్రాలూ వాడుకున్నాయి. సెప్టెంబర్ 7 నాటికి పై నుంచి ఇన్‌ఫ్లో పూర్తిగా ఆగిపోయింది. సెప్టెంబర్ 6న ఉదయం శ్రీశైలంలో 136.603 టీఎంసీల నీరు ఉండగా, అది ఏడో తేదీ ఉదయానికి 134.250 టీఎంసీలకు తగ్గింది. అది పదో తేదీ ఉదయానికి 127.283 టీఎంసీలకు పడిపోయింది.

# 22ఏ బాధితులకు అండగా బీఆర్ఎస్

### బాధితుల సమస్యలను కేటీఆర్, హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 11:22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూములు, ప్లాట్ల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు.ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని 22ఏ బాధితులు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా బాధితులతో సమావేశమైన కేటీఆర్, హరీశ్‌రావు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసిన ప్లాట్లను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధితులు తెలిపారు. తమ భూములు, ప్లాట్లపై హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి తమకు న్యాయం చేయాలని వారు కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 22ఏ సమస్యతో బాధపడుతున్న ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజలు తమ జీవితకాల పొదుపులతో కొనుగోలు చేసుకున్న భూములు, ప్లాట్ల విషయంలో అన్యాయం జరగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.22ఏ సమస్యపై బాధితుల తరఫున బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, బాధితులకు న్యాయం జరిగే వరకు వారి వెంట నిలబడతామని కేటీఆర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలువురు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, 22ఏ బాధిత కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధును బర్తరఫ్ చేయాలి

### టీపీసీసీ అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):ఎమ్మెల్సీ తాతా మధును తక్షణమే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అధ్యక్షతన కొత్తగూడెంలోని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ఇటీవల బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన పసుపు నీళ్ల శుద్ధీకరణ కార్యక్రమాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు అత్యంత పాశవికమైనవని సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతున్నాయని మండిపడ్డారు.అధికారం పోతే అసెంబ్లీకి రారా? అధికారం కోల్పోగానే బీఆర్ఎస్ నాయకులు బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ప్రజలు ప్రతిపక్ష హోదా ఇస్తే కేసీఆర్ కనీసం అసెంబ్లీ సమావేశాలకు కూడా హాజరుకాకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ పార్టీ కేవలం ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తుల ప్రయోజనాల కోసమే నడుస్తోందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి ప్రాంతీయ తత్వం తప్ప ప్రజల బాగు పట్టదన్నారు. ఇదే క్రమంలో బీజేపీపై విమర్శలు చేస్తూ బీజేపీ కేవలం మతతత్వ రాజకీయాలతో పబ్బం గడుపుకుంటోందని ఈ రెండు పార్టీలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోందని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో ఇప్పటికే విజయవంతంగా రైతులకు రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతోందని ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి అనేక ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని వివరించారు. భవిష్యత్తులోనూ రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్నతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొనేరు సత్యనారాయణ, ఆళ్ల మురళి, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతు రావు, శ్రీనివాసరావు, కార్తీక్, వై.శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా దుగ్గాని శ్యామల



అబ్దుల్లాపూర్ మెట్టు, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబరు 11 :అంతర్జాతీయ మానవ హక్కుల సంక్షేమ ట్రస్ట్ తెలంగాణ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా దుగ్గాని శ్యామల నియమితులయ్యారు. ఈ మేరకు ట్రస్ట్ నిర్వాహకులు ఆమెకు నియామక ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక సేవ, ప్రజలకు?ప్రభుత్వానికి మధ్య సమన్వయం పెంపొందించడం, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయడం వంటి లక్ష్యాలతో పనిచేస్తున్న సంస్థలో శ్యామలకు బాధ్యతలు అప్పగించారు.ట్రస్ట్ జారీ చేసిన నియామక పత్రంలో శ్యామల సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న వ్యక్తిగా పేర్కొంది. ఆమె అనుభవం, సామాజిక సేవా దృక్పథం సంస్థ కార్యకలాపాల విస్తరణకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల ఉల్లంఘనలపై అవగాహన కల్పించడంతో పాటు బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యతను అప్పగించింది.మహిళా హక్కుల కోసం కృషి:రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన దుగ్గాని శ్యామల తెలంగాణలో మహిళలకు మానవ హక్కులు, చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. మహిళలు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.సామాజిక సేవకు గుర్తింపు:మానవ హక్కులు, శాంతి, సామాజిక సేవా రంగాల్లో చేస్తున్న కృషికి గుర్తింపుగా తనకు ఈ బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందని దుగ్గాని శ్యామల పేర్కొన్నారు. ట్రస్ట్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ మహిళల హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



జల్పల్లి, జ్యోతి ప్రభంజనం,ప్రతినిధి,సెప్టెంబర్ 11 :జల్ పల్లి శ్రీరామ కాలనీ కోటి విద్య స్కూల్లో మట్టి గణపతులని విద్యార్థులకు అందించారు స్కూల్ టీచర్ లు. "మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో తమ విద్యార్థులకు, తల్లిదండ్రులకు మట్టి గణపతిలను అందజేశారు. సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రసాయనాలతో కూడిన గణపతి లను నీటిలో నిమజ్జనం చేసినప్పుడు రసాయనాలు నీటిలో కలిసినప్పుడు, నీటిలోని చాపలకు, నీరు తాగే వారికి హానికరం కలిగే చేస్తాయని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

చిట్యాల,నల్లగొండ: సెప్టెంబర్ 11(జ్యోతి ప్రభంజనం):చిట్యాల



మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శుక్రవారం చిట్యాల ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. మండల ప్రత్యేకాధికారి వి. వినోద్‌కుమార్, ఎంపీడీఓ జి. పాండు, చిట్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్ ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ వారిలో ప్రతిభను వెలికితీయాలని సూచించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సత్కరించడం ఇతరులకు స్ఫూర్తినిస్తుందన్నారు.ఎంఈఓ పానుగోతు సైదానాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు నాగయ్య, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

చిట్యాల,నల్లగొండ: సెప్టెంబర్ 11(జ్యోతి ప్రభంజనం): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు పీకే వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం చిట్యాల



తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాటం, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడానికి సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయడంతోపాటు జాతీయ సమైక్యతా భావాన్ని మరింత బలోపేతం చేయవచ్చన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.అనంతరం చిట్యాల మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గురులింగంకు కూడా వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమాల్లో బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు పోట్లపల్లి నర్సింహాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పున్న విష్ణు, కార్యదర్శి వరికుప్పల నర్సింహా, ఉపాధ్యక్షుడు ఉయ్యాల లింగస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గట్టోజు నరేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రకు ఇండస్ట్రియల్ కారిడార్..
# యువతకు ఉద్యోగాల కారిడార్

### దేవరకద్ర అభివృద్ధిపై అసెంబ్లీలో గళమెత్తుతున్న ఎమ్మెల్యే

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 11:దేవరకద్ర నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేసి, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా తన గళాన్ని వినిపిస్తున్నారు. ఈ ప్రాంతానికి పెట్టుబడులు తీసుకురావడం, పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయడం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి పలు అంశాలను తీసుకెళు న్నారు. దేవరకద్ర నియోజకవర్గాన్ని ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అసెంబ్లీలో బలంగా డిమాండ్ చేశారు. హైదరాబాద్?బెంగళూరు జాతీయ రహదారి 44కు సుమారు 68 కిలోమీటర్ల దూరంలో ఉండటం, హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉండటం, ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటం, జాతీయ రహదారులకు అనుసంధానం, మూడు రాష్ట్రాలకు అనుకూలమైన భౌగోళిక స్థానం వంటి అనేక సానుకూల అంశాలు దేవరకద్రకు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ అనుకూలతలను సద్వినియోగం చేసుకుని దేవరకద్రను ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేస్తే భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు వేలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటైతే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి బాటలు పడతాయని అన్నారు. బ్రహ్మోస్ ప్రాజెక్టుపై ప్రత్యేక చొరవదేవరకద్రలో బ్రహ్మోస్ ప్రాజెక్టు ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాజెక్టు కోసం సుమారు 416 ఎకరాల భూమిని అందించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. బ్రహ్మోస్ ప్రాజెక్టు కేవలం ఒక పరిశ్రమగా కాకుండా దేవరకద్ర పారిశ్రామిక అభివృద్ధికి తొలి అడుగుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేవరకద్రలో పారిశ్రామిక అభివృద్ధికి ఇండస్ట్రియల్ కారిడార్‌తో పాటు డ్రైపోర్టు ఏర్పాటు కూడా ఎంతో అవసరమని ఎమ్మెల్యే జి ఎం ర్ అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ



రహదారుల అనుసంధానం, ప్రాంత భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని డ్రైపోర్టు ఏర్పాటు చేస్తే పరిశ్రమల రాకకు మరింత అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. పెట్టుబడులు పరిశ్రమలు.. ఉద్యోగాలుతెలంగాణను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చేస్తున్న కృషికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. పెట్టుబడులు వస్తే పరిశ్రమలు వస్తాయి..పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి. ఉద్యోగాలు వస్తే దేవరకద్ర యువత భవిష్యత్తు మారుతుంది..మాటలకే పరిమితం కాకుండా పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాల ద్వారా దేవరకద్ర భవిష్యత్తును నిర్మించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# బంకమట్టితో గణపయ్యకు ప్రాణం పోసిన కుంట్లూరు
# హై స్కూల్ విద్యార్థినిలు

### విద్యార్థినుల సృజనాత్మకతకు ఉపాధ్యాయుల ప్రశంసలు..
### దార్ల,అక్షిత బృందానికి ప్రథమ బహుమతి

అబ్దుల్లాపూర్‌మెట్,జ్యోతి ప్రభంజనం,సెప్టెంబరు 11 :వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కుంట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సృజనాత్మకతకు పదును పెట్టారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు సంప్రదాయ పండుగల ప్రాధాన్యతను తెలియజేసే ఉద్దేశంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 6, 7, 8 తరగతులకు చెందిన విద్యార్థినీ,విద్యార్థులు బంకమట్టితో తమ ఊహాశక్తికి అనుగుణంగా విభిన్న ఆకృతుల్లో గణపయ్య ప్రతిమలను రూపొందించారు. ఎంతో ఆసక్తి, ఉత్సాహంతో విద్యార్థులు పాల్గొని తమ కళాత్మక నైపుణ్యాన్ని చాటుకున్నారు. అక్షిత బృందం ప్రత్యేక ఆకర్షణ7వ తరగతి విద్యార్థినులు దార్ల అక్షిత, అఖిల, లాస్య, రూప, అంజలి తదితరులతో కూడిన బృందం రూపొందించిన గణపయ్య ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణపయ్య తలపై శివుడి ఆభరణంగా భావించే ఐదు తలల నాగరాజు ఆకృతిని ఛత్రంలా రూపొందించడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. సంప్రదాయ భావనకు సృజనాత్మకతను జోడించి రూపొందించిన ఈ ప్రతిమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. విద్యార్థులు రూపొందించిన గణపతి ప్రతిమలను పరిశీలించిన ఉపాధ్యాయులు దార్ల, అక్షిత బృందాన్ని ప్రథమ బహుమతికి ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యతోపాటు సృజనాత్మకతకు పెద్దపీటఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలోని సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను అన్ని



రంగాల్లో తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయ బృందం కృషి చేస్తోందన్నారు. నేడు ఉన్నత పదవుల్లో కొనసాగుతున్న ఎంతోమంది ప్రముఖులు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అనంతరం ఉపాధ్యాయులు సతీష్‌కుమార్, మురళీకృష్ణ, రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, మురళీమోహన్, అరుణ సురేఖ, రమాదేవి, భాగ్య, శిరీష మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో తమ బాధ్యత ముగిసిపోదన్నారు. చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తెలిపారు. సందర్భానుసారంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో హైస్కూల్ అటెండర్ ఎస్.కె. అన్వర్ బాయ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల తయారీ

చిట్యాల,నల్లగొండ: సెప్టెంబర్ 11(జ్యోతి ప్రభంజనం): పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతోపాటు సంప్రదాయ పండుగల పట్ల బాధ్యతను అలవర్చేందుకు వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. వినాయకచవితిని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెరువు నుంచి సేకరించిన మట్టితో విద్యార్థులు స్వయంగా వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలను రూపొందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించి నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కాలుష్యానికి గురికాకుండా కాపాడుకోవచ్చని విద్యార్థులకు వివరించారు. పర్యావరణ హితమైన వినాయక చవితి నిర్వహణపై అవగాహన కల్పించారు. పాఠశాలలో గత పదేళ్లుగా మట్టి వినాయకుల తయారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వలిగొండ శంకర్ తెలిపారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ



కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అర్రూరి రాజు, ఉపాధ్యాయులు స్వరూప, సంగీత, సుజాత, ఇందిర, రజియా సుల్తానా, స్వాతి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్

సికింద్రాబాద్,జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 11:వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే విధంగా సీతాఫల్మండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ తో కలిసి మాజీ కార్పొరేటర్ డా. సామల హేమ పాల్గొన్నారు. అనంతరం నామాలగుండు వార్డు కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో కూడా డా. సామల హేమ పాల్గొని భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా వ్యవహరించాలని, రసాయనాలతో తయారయ్యే విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. భక్తి, సంప్రదాయాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుతూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకుందాం అని డా. సామల హేమ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్



సుధీర్ సింగ్,జి.హెచ్.ఎం.సి శానిటేషన్ డి ఈ నాగమణి,నాయకులు శైలేందర్,అశ్విన్,కృష్ణ ముదిరాజ్,బాబూరావు,సాగర్,రాజేష్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు చర్యలు తీసుకోవాలి

### దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక డిమాండ్

హయత్ నగర్,జ్యోతి ప్రభంజనం,సెప్టెంబరు 11:శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై తగిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం హయత్‌నగర్ మండల కేంద్రంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ గేటు బయట జరిగిన ఘటనకు స్పీకర్‌కు ప్రత్యక్ష సంబంధం లేకపోయినా ఆయనను ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత పదవిలో ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని పేర్కొన్నారు. తాతా మధుపై తగిన చర్యలు తీసుకోవడంతోపాటు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెలమకంటి దయాకర్, దళిత నాయకుడు పారంద స్వామి, ఎంఈఎఫ్ నాయకుడు ఎర్ర



రవీందర్, ఎమ్మార్పీఎస్ నాయకుడు బి. సుధాకర్ మాదిగ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు నల్లారి భాస్కర్, జెనిగే రమేష్, ఇరిగి రమేష్, నోముల సతీష్ యాదవ్, వాసు యాదవ్, పి. జగదీష్, కె. ఆదం తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలి

సికింద్రాబాద్,జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 11 :పర్యావరణ పరిరక్షణకు ప్రాముఖ్యతను కల్పించాల్సి ఉందని, ప్రకృతిని పరిరక్షిస్తేనే మానవాళి మనుగడ సాధ్యమని గుర్తించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లో చేపట్టిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని పద్మారావు గౌడ్ శుక్రవారం సితాఫలమండీ లోని తన క్యాంపు కార్యాలయంలో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవలి కాలంలో పర్యావరణ అనుకూల విధానాల పట్ల ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతోందని అన్నారు. మట్టి వినాయకులను వినియోగించడం పర్యావరణానికి అవసరమని అన్నారు. బల్దియా అధికార యంత్రాంగం తాయారు చేయించి అందించడం




ఆనందకరమని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ సామల హేమ, అధికారులు, నాయకులు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూ రీ సర్వేను వేగంగా పూర్తి చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):భూ రీ సర్వేలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి భూ



సరిహద్దులను కచ్చితంగా నిర్ధారిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోవర్ ట్యాబ్ పరికరాలతో చేపడుతున్న డిజిటల్ సర్వే ప్రక్రియను పరిశీలించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. డిజిటల్ విధానంలో సర్వే నిర్వహించడం వల్ల సమయం సిబ్బంది ఆదా కావడంతో పాటు ట్యాబ్‌లో నమోదైన సమాచారాన్ని నేరుగా కంప్యూటర్ ఆటోక్యాడ్‌లోకి మార్చుకునే అవకాశం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అమ్మగారిపల్లి, కుమ్మగూడెం పరిధిలో కాడస్ట్రల్ మ్యాపులు పాత రెవెన్యూ రికార్డుల ఆధారంగా సుమారు 1,900 ఎకరాలకు పైగా భూముల సరిహద్దులను నిర్ధారిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 1920ల నాటి ఫసలీ రికార్డులతో పాటు బూర్గంపాడు తాలూకాకు సంబంధించిన పాత రికార్డులను పరిశీలిస్తున్నట్లు వివరించారు. మూడు తరాలుగా భూములను అనుభవిస్తున్నప్పటికీ రికార్డుల్లో ఉపవిభజనలు నమోదు కాకపోవడం వల్ల ఎదురవుతున్న సమస్యలను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గోదావరి వరదలు భూమి కోతల కారణంగా కొన్ని ప్రాంతాల్లో పాత భూ సరిహద్దులు మారిపోయాయని సీతారామ ప్రాజెక్టు పరిసరాల్లో కొన్ని చోట్ల సుమారు 250 మీటర్ల మేర మార్పులు చోటుచేసుకున్నట్లు అధికారులు వివరించారు. 57/1 తదితర సర్వే నంబర్లలో నీట మునక ఇసుక మేటల కారణంగా పాత భూ గుర్తులు కనుమరుగైనట్లు తెలిపారు.కేఎంఎల్ ఫైళ్ల ఆధారంగా సుమారు 7.91 కిలోమీటర్ల మేర సరిహద్దులను గుర్తిస్తున్నామని రోజుకు సుమారు 2 కిలోమీటర్ల చొప్పున సర్వే నిర్వహించి 2 నుంచి 4 రోజుల్లో పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. పాత రికార్డులను సమగ్రంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు భూములపై స్పష్టత కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ ప్రాంతంలో రహదారి నిర్మించాలని కలెక్టర్‌ను కోరగా అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్ సీఎస్ఆర్ నిధులతో అవసరమైన మేరకు రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహసీల్దార్ సూర్యప్రకాష్, సర్వే అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరిని కరువు మండలంగా ప్రకటించాలి

### కరువు సహాయక చర్యలు చేపట్టాలి

కనిగిరి, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 11:రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక కరువు పరిస్థితులు నెలకొన్నాయని, దీంతో ప్రజలకు కనీస అవసరాలు తీర్చుకోవడం కూడా కష్టంగా మారిందని సీపీఐ కనిగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కనిగిరిలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, చేతివృత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కరువు పరిస్థితులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ డీటీకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పందిటి మోహన్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సాగుకు అనుకూల పరిస్థితులు లేక రైతులు పంటలు సాగు చేయలేని దుస్థితి నెలకొందన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయంపై ఆధారపడిన రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు సరైన ఉపాధి లభించకపోవడంతో అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకొని సుదూర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కనిగిరి ప్రాంతం ఇప్పటికే కరువు పరిస్థితులతో సతమతమవుతోందని, ఇక్కడ ఉపాధి అవకాశాలు లేక పలువురు భవన నిర్మాణ, ఇతర కూలీ పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని తెలిపారు.కరువు పరిస్థితులను



అధిగమించేందుకు ప్రభుత్వం తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని, కరువు భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మార్కాపురం జిల్లాలోని 21 మండలాల్లో కరువు పనులు ప్రారంభించి, ఉపాధి హామీ పథకం కింద ప్రతి కుటుంబానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. రోజుకు ప్రతి కూలీకి రూ.600 వరకు కూలి లభించేలా చర్యలు తీసుకోవాలని, పశువులకు దాణా అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కరువు పరిస్థితులపై ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులు, గ్రామీణ పేదలను ఆదుకునేలా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని పందిటి మోహన్ కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మీరావలి, ఖాజావలి, బ్రహ్మం, యేసయ్య, శేషాద్రి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దయ చూపండి.. మా సమస్యలు పరిష్కరించండి

### రైస్ మిల్లర్స్ అధికారులకు గోడు

### రైస్ మిల్లుల అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం): ధాన్యం మిల్లింగ్ నిలిపివేత బిల్లింగ్ సమయంలోఏర్పడిన తరుగు ఎఫ్‌సిఐ ద్వారా బాయిల్డ్ రైస్ స్వీకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయం తీసుకోవాలని రైస్ మిల్లుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ బిల్లింగ్ ప్రక్రియలో ట్రాన్స్‌ఫర్ట్ నూకలు ఇతర తరుగుదలలు కలిపి సుమారు 15 శాతం నుండి 20శాతం వరకు తరుగు వస్తుందని ఈ తరుగుదలను ఫిజికల్ వెరిఫికేషన్ సమయంలో సరైన విధంగా తీసుకోకపోవడం వల్ల రైస్ మిల్లర్స్ కు తీవ్ర ఆర్థిక నష్టం కలుగుతుందని ఈ కారణంగా ప్రస్తుతం మిల్లింగ్ ప్రక్రియకొనసాగించడం ఆర్థికంగా సాధ్యం కానీ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్సీఐ ద్వారా బాయిల్డ్ రైస్ స్వీకరించకుండా రా రైస్ మాత్రమే ఇవ్వాలని సూచిస్తున్నప్పటికీ మిల్లులకుకేటాయించబడుతున్న ధాన్యంరా రైస్ తయారీకి అనుకూలంగా లేకపోవడం వల్ల దానిని రా రైస్ గా మిల్లింగ్ చేసి సరఫరా చేయటం సాధ్యం కాని పని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. పై సమస్యలకు తగిన పరిష్కారం లభించే వరకు మిల్లింగ్ కార్యక్రమాలు నిలిపివేయాలని జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ నిర్ణయించుకుందని స్పష్టం చేశారు. సమస్యలపై సానుకూలంగా పరిశీలించి రైస్ మిల్లర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను తగిన పరిష్కారం చూపటంతో పాటు ఎఫ్ సి ఐ ద్వారా బాయిల్డ్ రైస్ స్వీకరణ మిల్లింగ్ కు సంబంధించిన ఇతర సమస్యలను పరిష్కరించే విధంగా అధికారుల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



అధ్యక్షుడు జుగల్ కిషోర్ ఖండేల్వాల్, సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, ట్రెజరర్ పల్లపోతు శ్రీనివాసు, వెంకటేశ్వర రెడ్డి, కంచర్ల శ్రీనివాసు జిల్లా రైస్ మిల్లు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం): విధి నిర్వహణలో అటవీ సంపద పర్యావరణ పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అటవీ శాఖ అధికారులు సిబ్బంది సేవలు త్యాగాలు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొత్తగూడెం ఇల్లందు క్రాస్‌రోడ్స్ లోని చలమల శ్రీనివాసరావు మెమోరియల్



సెంట్రల్ పార్క్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ అమరవీరుల సంస్మరణ సభకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులు చలమల శ్రీనివాసరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ అంకిత్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అటవీ సంపదను కాపాడే క్రమంలో ఎంతోమంది అటవీ శాఖ అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకోవడం వారి సేవలను భావితరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత అని అన్నారు. అటవీ శాఖలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది అటవీ సంపద సంరక్షణలో అత్యంత కీలకమైన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ భద్రతా పరికరాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇతర మౌలిక సౌకర్యాలను అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం నేరాల స్వభావం మారుతున్న నేపథ్యంలో అటవీ నేరాలను నియంత్రించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఒక రకమైన నేరాలు అధికంగా ఉండగా ప్రస్తుతం సైబర్ నేరాలు కృత్రిమ మేధస్సు ఆధారిత నేరాలు తదితర కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని అదే విధంగా అటవీ నేరాలను అరికట్టేందుకు కూడా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అటవీ శాఖ సిబ్బంది సాంకేతికంగా మరింత సామర్థ్యం పెంచుకోవాలని అన్నారు. శాస్త్రీయ పద్ధతులు ఆధునిక పరికరాలు లైటింగ్ కమ్యూనికేషన్ తదితర సౌకర్యాలతో పాటు సిబ్బందికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ శాఖ సిబ్బంది కుటుంబ సభ్యుల త్యాగాలను కూడా సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని కలెక్టర్ అన్నారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని అటవీ సంపదను పరిరక్షించేందుకు అటవీ శాఖ అధికారులు సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని కష్టపడి పనిచేయడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తారమైన అటవీ ప్రాంతాన్ని కలిగి ఉందని ఇక్కడి గిరిజన సమాజానికి అడవులతో ఎంతోకాలంగా సన్నిహిత సంబంధం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కోయలు కొండరెడ్లు తదితర గిరిజన సమాజాలు అడవులతో మమేకమై జీవిస్తున్నారని అటవీ శాఖ గిరిజన సమాజాల మధ్య పరస్పర సహకారం సమన్వయం ఎంతో ముఖ్యమని అన్నారు. అటవీ సంపదను పరిరక్షించడంతో పాటు గిరిజనుల హక్కులను కూడా కాపాడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అటవీ సంరక్షణ అటవీ హక్కులు తదితర అంశాలపై అధికారులు అటవీ శాఖ సిబ్బంది గిరిజన సమాజాల భాగస్వామ్యంతో అవగాహన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అడవులను కాపాడటం పర్యావరణాన్ని పరిరక్షించడం ఎంత ముఖ్యమో అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల హక్కులను పరిరక్షించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఈ రెండు అంశాల మధ్య సమతుల్యతను పాటిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.అటవీ అమరవీరుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో అటవీ సంపదను రక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం సమాజం అండగా నిలవాలని వారి త్యాగాలకు తగిన గౌరవం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పి రోహిత్ రాజు, జిల్లా అటవీ అధికారి సిధార్థ్ విక్రమ్ సింగ్ , అటవీ శాఖ అధికారులు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ఇతర అటవీ శాఖ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తేలేత్తకుండా చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 11:రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తేలేత్తకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో అవరమైన చర్యలు తీసుకోవాలని జీ హెచ్ యం సి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ కన్నం సత్యనారాయణ అధికారులను ఆదేశించారుఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జోనల్ కమిషనర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో చాంద్రాయణగుట్ట నర్కి పూల్ బాగ్ లోని జోనల్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం పలు విభాగాల అధికారులతో




సమీక్షా సమావేశం నిర్వహించారు.ఉత్సవాలకు చేపట్టవలసిన ఏర్పాట్ల పై జోనల్ కమిషనర్ సత్యనారాయణ సానిటేషన్, ఇంజనీరింగ్, యు బి డి, టౌన్ ప్లానింగ్, విభాగాల అధికారులతో ఆరా తీసి పలు అంశాలను వివరించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సత్యనారాయణ లు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో ఇప్పటికే ఉత్సవ సమితి నిర్వాహకులతో అన్ని ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి అవసరమైన చర్యలు చేపట్టమన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పరిశుద్ధ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు . మండపాలకు వినాయక విగ్రహాలు తరలించే ప్రధాన మార్గలో రోడ్ల పైకి ఉన్న చెట్ల కొమ్మలను తొలగించమన్నారు. రోడ్లు, పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టామన్నారు. రోడ్లపై ఏర్పడా గుంతలకు ప్యాచ్ వర్క్ లు నిర్వహించి వాహనాలకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశుద్ధ సమస్యల పరిష్కారానికి 220 మంది ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నమని తెలిపారు. ఉత్సవాలకు ప్రతి సర్కిల్ కు నలుగురు సిబ్బంది, రెండు వాహనాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గణేష్ మండపాల వద్ద పూజలకు వాడిన సామాగ్రిణి పోగు చేసేందుకు బ్లాక్ కవర్లను అందజేయనున్నమన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 31 మొబైల్ టాయిలెట్లను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు శుభ్రపరిచేందుకు సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ల్యాండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో చివరి రెండు రోజుల పాటు గణేష్ శోభ యాత్రలు కొనసాగే ప్రధాన రోడ్లలో వాహనాలకు సమస్యలు రాకుండా 50 ప్రత్యేక క్రెన్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉత్సవాలు ముగిసే వరకు ఎలాంటి సమస్యలు రాకుండా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో చార్మినార్ సర్కిళ్ డిప్యూటీ కమిషనర్ రాజు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ ఇందిరా బాయి , యూ బీ డీ డిప్యూటీ డైరెక్టర్ విష్ణు వర్ధన్, వెటిర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వివేకానంద్, ఈఈ లు యాదగిరి, మాధవి , ఏ యం హెచ్ ఓ లు డాక్టర్ శైలీ, డాక్టర్ ప్రవీణ్, టౌన్ ప్లానింగ్ ఏ సీ పి రజిత,డి ఈ లు, ఏ ఈ లు, పారిశుద్ధ్య, విభాగనీ అధికారులు పాల్గొన్నారు.

printed and published by Rapolu Lingaswamy,onbehalf of printed at SMILYS ONLINE 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana Editor: Rapolu Lingaswamy.pone:9908103501, PRGI NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com